నీనీ వేసిన రెండు రోజుల్లోనే పగుళ్లు తేలిన డ్రైనేజీ స్లాబ్

నాసిరకంగా సైడ్ డ్రైనేజీ నిర్మాణం

పట్టించుకోని ఎన్‌హెచ్ అధికారులు

తాడ్వాయి, ఏప్రిల్ 1 : మండలకేంద్రంలోని జాతీయ రహదారి వెంట నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజీ పనులు నాసిరకంగా సాగుతున్నాయి. ఎన్‌హెచ్ అధికారులు పట్టించుకోకపోవడంతో నిర్మించిన రెండు రోజులకే పగుళ్లు తేలుతున్నాయి. రెండేండ్ల క్రితం మండలకేంద్రంలో 163వ జాతీయ రహదారిని కిలోమీటర్ మేర రోడ్డును నాలుగు లేన్లుగా నిర్మించేందుకు నిధులు విడుదల కాగా, పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ రోడ్డు పనులను పూర్తి చేశాడు. ఆరు నెలల నుంచి సైడ్ డ్రైనేజీ పనులను ప్రారంభించాడు. పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించకపోవడంతో సీసీ పోసిన రెండు రోజులకే పగుళ్లు వస్తున్నాయి. ఎన్‌హెచ్ అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు స్పందించి పనుల్లో నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వ్యూ పాయింట్ నుంచి మైన్‌ను పరిశీలిస్తున్న సందీప్ కుమార్ సుల్తానియా

తాడిచర్ల ఓసీపీ, కేటీపీపీని సందర్శించిన సీఎండీ

మల్హర్/ గణపురం, ఏప్రిల్ 1 : జెన్కో భూ ఉపరితల బొగ్గు గనుల తవ్వకాల్లో భాగంగా తాడిచర్లలోని ఓసీపీని మంగళవారం జెన్కో సీఎండీ సందీప్‌కుమార్ సుల్తానియా పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యూ పాయింట్ వద్దకు వెళ్లి మైన్ స్థితిగతులను పరిశీలించారు. పెద్ద తాడిచర్లలోని డేంజర్ జోన్ ప్రాంతాన్ని కూడా వ్యూ పాయింట్ వద్ద నుంచి పరిశీలించారు. అనంతరం అధికారులతో కలిసి అక్కడే మొక్కలను నాటారు. క్యాంపు వద్ద జెన్కో, ఏఎమ్మార్ అధికారులతో సమావేశం నిర్వహించారు. 2024-2025 సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం చేరుకోవడంపై అభినందించారు. సమస్యలను పరిష్కరించాలని భూ నిర్వాసితులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ దశల వారీగా సమస్యలను పరిష్కరించడానికే మైన్‌ను సందర్శించినట్లు వారికి తెలిపారు. అలాగే కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టును సందీప్‌కుమార్ సుల్తానియా సందర్శించారు. మొదటి, రెండో దశ విద్యుత్ ఉత్పత్తి యూనిట్లను పరిశీలించి బాయిలర్, టర్బైన్, స్విచ్ యార్డ్, జెన్కో కాలనీ, జెన్కో పాఠశాలతో పాటు అన్ని విభాగాలను తనిఖీ చేశారు. లోపాలు ఉన్న విభాగాలపై అధికారులను మందలించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును ఆయన మర్యాదపూర్వకంగా కలిసి జెన్కో ప్రభావిత గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడంతో పాటు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై చర్చించారు. అనంతరం సీఎండీకి ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్‌పై జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు వినతిపత్రం ఇచ్చారు. ఆయన వెంట ఏఎమ్మార్ కంపెనీ ఎండీ మహేశ్వర్‌రెడ్డి, సీఈవో డీఎల్‌ఆర్ఎ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్లు విశ్వనాధరాజు, శ్రీధర్, డైరెక్టర్ లక్ష్మయ్య, కేటీపీపీ సీఈ శ్రీప్రకాశ్, ఏజెంట్ జీవకుమార్, జీఎం మోహన్‌రావు, ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్‌రెడ్డి, జనరల్ మేనేజర్ కేఎస్ఎన్ మూర్తి, అధికారులున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మకం

★హన్మకొండ సమీపంలోని యాదవనగర్ పెట్రోల్ పంప్ రెడ్డిపురం ప్రాంతంలో సాయికృపా కాలనీలో రెండు కొత్త తూర్పు ముఖంగా187 గజాల ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మకానికి ఉన్నాయి.
Cont: VRN Developers & Builders-9700101918.
NTW-332491

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

WANTED

jobs Apply Now!

★మా వద్ద పనిచేయుటకు స్త్రీ, పురుషులు (6) గురు కావలెను. వయస్సు: 30 సం॥ల లోపువారు. ఉచిత వసతి, జీతం : 10,000/- నుండి 15,000/- వరకు. సెల్: 9849316058, వరంగల్.
NTW-336919

TOURS & TRAVELS

★16/04/25 అయోధ్య, కాశీ, నేపాల్, ముక్తినాథ్ యాత్ర & 09/05/25 సరస్వతీ పుష్కరాలు, చార్‌ధామ్ యాత్ర. రై+బ+భో+వ. భాగ్యలక్ష్మి టూర్స్. Ph: 9397617094.
NT-1899

మహిళ లకు శుభవార్త

★శ్రీ శైలి బ్యూటీ పార్లర్‌లో ఫ్రీ బ్యూటీషియన్ కోర్సు గవర్నమెంట్ సర్టిఫికెట్‌తో నేర్పించబడును. టైలరింగ్, మగ్గం వర్క్, మెహింది 5 వేలకే With సర్టిఫికెట్‌తో నేర్పబడును. సెల్: 9989060668
NTW-336920

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లెన బాక్ అండ్ వెట్ పకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ లండ్ వైట్ ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఇసుక లారీలకు బ్రేకులు వేసేదెవరు?

- నెత్తురోడుతున్న రహదారులు
- ఓవర్‌టేక్.. ఓవర్ స్పీడ్‌తో పలువురి మృత్యువాత
- నియంత్రించలేకపోతున్న అధికారులు

రాత్రి వేళలో ప్రమాదకరంగా వస్తున్న ఇసుక లారీలు

ప్రగళ్లపల్లిలో లారీ ఢీకొట్టడంతో గాయపడిన శ్రీరామ్మూర్తి (ఫైల్)

వాజేడు, ఏప్రిల్ 1 : అడ్డూ అదుపు లేని అతివేగం.. మా దారి రహదారి.. ఎవరైనా అడ్డొస్తే మాకేం సంబంధంలేదు అనేలా ఉంది ఇసుక లారీల డ్రైవర్ల పరిస్థితి. రాత్రి, పగలు అనే తేడాలేకుండా నిత్యం వందలాది లారీలు ఒకదాని వెంట ఒకటి రయ్.. రయ్‌మంటూ వెళ్తూనే ఉంటాయి. రహదారి వెంట వచ్చే చిన్న వాహనదారులు వాటి స్పీడ్‌కు వారి వెన్నులో వణుకు పుడుతుంది. ఎప్పుడు ఏ లారీ తగులుతుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్తుంటారు. ఈ క్రమంలో ములుగు జిల్లాలో ఏదో ఒక చోట ప్రాణం పోవడమో.. లేక ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లడమే నిత్య కృత్యమే. లారీలను కట్టడి చేయాల్సిన సంబంధిత అధికారులు మిన్నకుండడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని బాధితులు వాపోతున్నారు. అతివేగంతో పాటు ఎదురుగా వెళ్లే వాహనాలను ఓవర్‌టేక్ చేసిన సమయాల్లో వాహన దారులతో పాటు పాదచారులను ఢీకొన్న ఘటనల్లో వాజేడు, వెంకటాపురం (నూగూరు), ఏటూరునాగారం, మంగపేట, తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల్లో చాలా మంది చనిపోయారు. రాత్రి, పగలు అనే తేడాలే కుండా లారీలు తిరుగుతుండడంతో డ్రైవర్లు నిద్రమత్తుతో పాటు అజాగ్రత్తగా నడపడమే కారణంగా చెప్పున్నారు. ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు అనాథగా మారుతున్నాయి. ఇటీవల వెంకటాపురం, వాజేడు మండలాల్లో ఇసుక లారీలు ఢీకొని కొందరు చనిపోగా మరికొందరు దవాఖానల్లో చికిత్స పొందుతున్నారు. మార్చి 30న ప్రగళ్లపల్లి గ్రామంలో వెంకటాపురం వైపు నుంచి వస్తున్న ఇసుక లారీ వాజేడు వైపు నుంచి వెంకటాపురం మండలం బర్లగూడేనికి బైక్‌పై వెళ్తున్న యువకుడు తాటి శ్రీరామ్మూర్తిని లారీ ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేసే క్రమంలో ఢీకొంది. తీవ్ర గాయాలపాలైన అతడు హనుమకొండలోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నా సంబంధితశాఖ అధికారులు లారీల స్పీడ్‌కు బ్రేకు ఎందుకు వేయడంలేదనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు ప్రమాదాలు జరుగకుండా నింత్రి చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

టేకుమట్ల : సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

పీడీఎస్ బియ్యం దందాకు అడ్డుకట్ట

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

చిట్యాల/ మొగుళ్లపల్లి/ టేకుమట్ల/ గణపురం/ రేగొండ/ భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 1 : పీడీఎస్ బియ్యం దందాకు అడ్డు కట్టడమే ధ్యేయంగా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం ఆయన చిట్యాల మండలం వెంకటరావుపల్లి(సి), మొగుళ్లపల్లి, టేకుమట్ల, గణపురం, రేగొండ మండలాలు, భూపాలపల్లి పట్టణంలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించి పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. మొగుళ్లపల్లి మండలకేంద్రంలోని 63 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. గణపురం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 26 మందికి రూ.8,36,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇచ్చారు. మంజూర్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి రూరల్, భూపాలపల్లి పట్టణంలోని లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం ద్వారా మాఫియాలు ఉండేవని, ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. కాంగ్రెస్ చిట్యాల, టేకుమట్ల, గణపురం మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, కోటగిరి సతీశ్‌గౌడ్, రేపాక రాజేందర్, జిల్లా కార్యదర్శి మధు వంశీకృష్ణ, డీఎస్‌వో శ్రీనాథ్, వేణుగోపాల్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రాములు, తహసీల్దార్లు హేమ, సునీత, విజయలక్ష్మి, మధురకవి సత్యనారాయణస్వామి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ రఫీ, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగ రావు, టేకుమట్ల మాజీ జడ్పీటీసీలు పులి తిరుపతి రెడ్డి, ఓరమ్ సమ్మయ్య, కట్ల సదయ్య, కృష్ణారెడ్డి, ఆర్ఐ సంతోష్, గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, రేషన్ షాప్ డీలర్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు దుగ్యాల సరస్వతి, మాజీ జడ్పీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ పాల్గొన్నారు.

అప్ప చెల్లించాలని రైతులకు అడ్డి వ్యాపారి వేధింపులు?

ఏటూరునాగారం, ఏప్రిల్ 1 : మండలంలోని రామన్నగూడెం, రాంనగర్‌కు చెందిన మిర్చి రైతులను గుంటూరుకు చెందిన అడ్డి వ్యాపారి అప్పులు చెల్లించాలని వేధిస్తున్నట్లు సమాచారం. 2018, 2019 సంవత్సరంలో గుంటూరుకు చెందిన అడ్డి వ్యాపారి ఇక్కడి రైతులకు మిర్చి సాగు చేసేందుకు కొంత పెట్టుబడి పెట్టాడు. పంట చేతికొచ్చిన తర్వాత కరోనా రావడంతో రైతులు అక్కడికి వెళ్లలేక మిర్చిని గుంటూరుకు పంపించినట్లు తెలుస్తున్నది. సదరు వ్యాపారి మిర్చిని కోల్డ్ స్టోరేజ్‌లో భద్రపర్చి తర్వాత అమ్ముకున్నాడు. అప్పటి నుంచి వ్యాపారి, రైతుల మధ్య లెక్కలు తేలలేదు. తెచ్చిన అప్పుకు పంపించిన మిర్చికి తమ అప్పు సరిపోయిందని రైతులు భావించారు. ఇటీవల సదరు వ్యాపారి తరపున కొందరు ఇక్కడకు వచ్చి అప్పులు చెల్లించాలని రైతులను ఇబ్బంది పెడుతున్నట్లు సమాచారం. తాము పంపించిన మిర్చికి ఎలాంటి అమ్మకం పట్టీలు ఇవ్వలేదని, మిర్చి అమ్మగా ఎంత వచ్చింది? ఎంత బాకీ ఉన్నామనే విషయం అప్పుడు చెప్పకుండా పంటలు నష్టపోయి తామంటే ఇప్పుడు వచ్చి ఇబ్బంది పెట్టడంపై రైతులు అందోళన వ్యక్తం చేసినట్లు తెలిసింది. రైతులు దిక్కుతోచని స్థితిలో తమకు న్యాయం చేయాలని కోరుతున్నట్లు తెలుస్తున్నది.

దళితబంధు నిధుల కోసం 12న మహాధర్నా

కాటారం, ఏప్రిల్ 1 : దళితబంధు నిధులు విడుదల చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 12న మహాధర్నా చేపట్టనున్నట్లు జిల్లా దళితబంధు సాధన సమితి అధ్యక్షుడు సంపత్ మహారాజ్ తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలో సబ్ డివిజన్ పరిధిలోని దళితబంధు లబ్ధిదారుల ప్రత్యేక సమావేశం జరిగింది. గత ఏడాది కాలంగా పలుమార్లు ప్రభుత్వానికి విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. లబ్ధిదారులంతా ఏకమై ప్రభుత్వం నిధులు జమ చేసే వరకు పోరాటం సాగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సమావేశంలో లబ్ధిదారులు జక్కయ్య, వెంకన్న, మధుకర్, చందు, లస్మన్న, సంతోష్, రాజు, నగేశ్, ప్రవీణ్, సతీశ్, ప్రభాకర్, సత్యం, స్వర్ణలత, బొందమ్మ, రామన్న పాల్గొన్నారు.

ఆకతాయి వీరంగం..

ఆర్టీసీ బస్సు అద్దాలు పగల కొట్టి డ్రైవర్, కండక్టర్‌పై దాడి

గణపురం, ఏప్రిల్ 1 : ఓ ఆకతాయి వీరంగం సృష్టించి పల్లె వెలుగు బస్సు అద్దాలు పగలగొట్టి డ్రైవర్, మహిళా కండక్టర్‌పై దాడికి దిగాడు. ఈ ఘటన మంగళవారం బుర్రకాయలగూడెంలో జరిగింది. డ్రైవర్, కండక్టర్ తెలిపిన వివరాల ప్రకారం... పరకాల డిపోకు చెందిన ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు ములుగు నుంచి పరకాలకు ప్రయాణికులతో వెళ్తున్నది. ఈ క్రమంలో బుర్రకాయలగూడెం సమీపంలో గాంధీనగర్ గ్రామానికి చెందిన యువకుడు నరేశ్ బైక్‌పై ట్రిపుల్ రైడ్ చెస్తూ బైకును బస్సు ముందు పెట్టి దురుసుగా ప్రవర్తించడమే కాక కర్రతో బస్సు అద్దాలు పగలగొట్టాడు. అంతటితో ఆగకుండా డ్రైవర్ భిక్షపతిపై దాడికి దిగాడు. కండక్టర్ వీడియో తీస్తుండగా ఆమెపై దాడి చేసే ప్రయత్నం చేశాడు. దీంతో బస్సులో ఉన్న ప్రయాణికులు నరేశ్ ను మందలించగా అక్కడి నుంచి పారిపోయాడు. డ్రైవర్, కండక్టర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వామపక్ష నాయకుల అరెస్టు

ములుగురూరల్, ఏప్రిల్ 1 : జిల్లా కేంద్రంలోని సీపీఎం నాయకులు జంపాల రవీందర్, ముత్యాల రాజు, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కుమ్మరి సాగర్‌ను మంగళవారం తెల్లవారుజామున పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయించడం సరికాదన్నారు. సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల నాయకులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

ములుగు పోలీస్ స్టేషన్‌లో వామపక్ష నాయకులు

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితులకు నష్ట పరిహారం విడుదల చేయాలి

మంగపేట, ఏప్రిల్ 1 : ఎస్టీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టిన బాధితులకు నష్ట పరిహారం నిధులు విడుదల చేయాలని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు, జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు రాజమల్ల సుకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు పరిహారం చెల్లించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తున్నదన్నారు. వివిధ కేసులకు సంబంధించి ఫిర్యాదుదారులు కోర్టులకు హాజరయ్యేందుకు, ఇతరత్రా ఖర్చుల కోసం ప్రభుత్వం పరిహారం నిధులు ఇవ్వాల్సి ఉందన్నారు. ఈకేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదైన వెంటనే 25 శాతం, పోలీసులు కోర్టుల్లో చార్జ్ షీట్ వేయగానే 50 శాతం, శిక్ష ఖరారైన తరువాత మరో 25 శాతం పరిహారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. చాలా కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదైన తరువాత 25 శాతం పరిహారం ఇచ్చి ఆ తరువాత విడుతల వారీగా చెల్లించడంలేదన్నారు. ఇప్పటికైనా నిధులను విడుదల చేయాలని ఆయన కోరారు.

గ్రూప్ 1 ర్యాంకర్‌కు స్వేరోస్ సన్మానం

ఏటూరునాగారం, ఏప్రిల్ 1 : మండలకేంద్రంలోని ఆకులవారిఘనపూర్‌కు చెందిన దైనంపల్లి ప్రవీణ్‌కుమార్ గ్రూప్ 1 ఫలితాల్లో 105వ ర్యాంకు సాధించగా మంగళవారం స్వేరోస్ ఆధ్వర్యంలో సన్మానించారు. పేదరికం చదువుకు అడ్డు కాదని ప్రవీణ్‌కుమార్ నిరూపించాడని, ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని చదువులో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో స్వేరోస్ బొట్ల కార్తీక్, ఎంపల్లి రాజు, వావిలాల కిశోర్, పడిదల ప్రభు, మహేందర్, దేపాక సాగర్, సతీశ్, యాకూబ్ పాషా, వావిలాల రవితేజ, మామిడి రాజు, చింతం ప్రణయ్ పాల్గొన్నారు.

దళితబంధు నిధుల కోసం 12న మహాధర్నా

కాటారం, ఏప్రిల్ 1 : దళితబంధు నిధులు విడుదల చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 12న మహాధర్నా చేపట్టనున్నట్లు జిల్లా దళితబంధు సాధన సమితి అధ్యక్షుడు సంపత్ మహారాజ్ తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలో సబ్ డివిజన్ పరిధిలోని దళితబంధు లబ్ధిదారుల ప్రత్యేక సమావేశం జరిగింది. గత ఏడాది కాలంగా పలుమార్లు ప్రభుత్వానికి విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. లబ్ధిదారులంతా ఏకమై ప్రభుత్వం నిధులు జమ చేసే వరకు పోరాటం సాగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సమావేశంలో లబ్ధిదారులు జక్కయ్య, వెంకన్న, మధుకర్, చందు, లస్మన్న, సంతోష్, రాజు, నగేశ్, ప్రవీణ్, సతీశ్, ప్రభాకర్, సత్యం, స్వర్ణలత, బొందమ్మ, రామన్న పాల్గొన్నారు.

నెరవేరని సింగరేణి లక్ష్యం

- సంస్థ ఇచ్చిన టార్గెట్ 49.60 లక్షలు.
- సాధించిన ఉత్పత్తి 37.02 లక్షలు

కృష్ణకాలనీ, ఏప్రిల్ 1 : గడిచిన 2024– 25 ఆర్థిక సంవత్సరంలో భూపాలపల్లి ఏరియా కాకతీయ గనుల్లో సింగరేణి యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం నెరవేరలేదు. 49.60 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి 37.02 లక్షల టన్నులతో 75 శాతంలో నిలిచింది. ఈ 2025– 26 ఆర్థిక సంవత్సరానికి 46.54 లక్షల ఉత్పత్తి లక్ష్యంగా టార్గెట్ విధించారు. గత ఏడాది కంటే సుమారు 3 లక్షల టన్నుల టార్గెట్ తగ్గించారు. భూపాలపల్లి ఏరియాలో 4 భూగర్భ గనులు, 2 ఓపెన్ కాస్టు గనులున్నాయి. ఈ ఏడాది మిగిలిన 12,57,708 లక్షల బొగ్గు ఉత్పత్తిని వెలికితీయలేకపోయారు. ఈ మేరకు ఇప్పటి నుంచి నిర్దేశించిన ఉత్పత్తిని సాధించేందుకు అధికారులు ఏరియాలోని ప్రతి గనికి నెలలు, రోజు వారీగా విభజించి కేటాయించారు.

ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నాం..

వివరాలు వెళ్లడిస్తున్న జీఎం రాజేశ్వర్‌రెడ్డి

భూపాలపల్లి ఏరియాలో భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ గనుల్లో ఈ ఆర్థిక సంవత్సరంలో యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఆయన వార్షిక బొగ్గు ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. ఏరియాలో బాధ్యతలు స్వీకరించిన నవంబర్ నుంచి బొగ్గు ఉత్పత్తి, రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలను పరిశీలించినట్లు చెప్పారు. ఇసుక కొరతను అధిగమించడానికి కేటీపీపీ నుంచి బూడిద, గోదావరి నుంచి ఇసుక రవాణా చేసుకునేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఓసీ– 2లో 3వ సీమ్‌ను ప్రారంభించి బొగ్గు ఉత్పత్తి చేస్తున్నామని, ఓసీ– 3లో నూతన కాంట్రాక్ట్‌తో ఓబీ, బొగ్గు ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. గైర్హాజరు శాతాన్ని తగ్గించడానికి కార్మికులు, కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను సమష్టి కృషితో పెంచాలన్నారు. గత ఏడాదితో పోలిస్తే సుమారు రూ.46 కోట్ల నష్టాలను తగ్గించామన్నారు. వేసవికాలం నేపథ్యంలో కార్మికులకు రక్షణ చర్యలు తీసుకుంటామని, రెండు బ్యారెక్‌లను కలిపి ఒక క్యాంటర్‌గా మార్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కేటీకే 5వ గనిలో ఒక షిఫ్టును మహిళలకు కేటాయింపు, వర్క్ షాపును సిద్ధం చేసేందుకు ప్రణాళికలు చేశామన్నారు. సమావేశంలో అధికారులు వెంకటరామిరెడ్డి, జోతి, సురేఖ, రవికుమార్, మారుతి, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

ఓసీ 3 ప్రాజెక్ట్ ఉత్పత్తిలో వెనకంజ

ఏరియాలో నాలుగు భూగర్భ గనులకు 9.60లక్షలు, రెండు ఓపెన్ కాస్టులకు 40 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని కేటాయించారు. భూగర్భ గనుల నుంచి 6,93,013 లక్షలు, ఓపెన్ కాస్ట్ -2 ప్రాజెక్ట్‌లో 15 లక్షల టన్నుల టార్గెట్‌కు 14,67,133 లక్షలు, ఓసీ– 3లో 25 లక్షల టన్నులకు కేవలం 15,42,146 లక్షల టన్నులు మాత్రమే సాధించి 62 శాతంలో నిలిచింది. ఓపెన్ కాస్టు-3 ప్రాజెక్ట్‌ను ప్రారంభించి నాలుగేళ్లవుతున్నా పూర్తి స్థాయిలో బొగ్గు ఉత్పత్తి చేయడం లేదు. భూగర్భ గనులతో సమానంగా ఓపెన్ కాస్టులో కూడా ఉత్పత్తి తగ్గడంతో భూపాలపల్లి ఏరియా ఉత్పత్తిలో వెనకబడినట్లు రికార్డుల్లో నమోదైంది.

బెట్టింగ్ యాప్‌లతో అప్రమత్తంగా ఉండాలి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 1 : అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత ప్లే కార్డ్స్, గేమింగ్ యాప్, ఐపీఎల్ బెట్టింగ్‌లకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్పీ కిరణ్ ఖరే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్, ప్లే కార్డ్, గేమ్స్, ఐపీఎల్ బెట్టింగ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై నిఘా పెట్టాలని, ప్రతి రోజూ వారు చేస్తున్న పనులపై ఆరా తీయాలన్నారు. బెట్టింగ్ యాప్‌ల డౌన్‌లోడ్‌తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు, సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లే అవకాశం ఉందన్నారు. బెట్టింగ్ సంబంధిత సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు.

రాజీవ్ యువ వికాస్ పథకం ఆన్‌లైన్ గడువు పొడిగింపు

కాటారం/ మహాదేవపూర్ (కాళేశ్వరం), ఏప్రిల్ 1 : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం ఆన్‌లైన్ గడువును ఈ నెల 14 వరకు పొడిగించినట్లు ఎంపీడీవోలు బాబు, వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రూ. 50 వేల నుంచి రూ.4 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉందని, ఆయా యూనిట్లకు సబ్సిడీ కూడా ఉందన్నారు. ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తు పత్రాలు, బెనిఫిషరీ పాస్ ఫొటో, ఇతర ధ్రువపత్రాలు జత పరిచి మండల ప్రజాపరిషత్ కార్యాలయం, ప్రజాపాలన సేవా కేంద్రంలో సమర్పించాలని వారు కోరారు.

గ్రూప్-1లో మేఘుకు 22వ ర్యాంకు

ములుగురూరల్, ఏప్రిల్1 : ములుగు పట్టణానికి చెందిన శీలం రఘువీర్– శ్రీదేవి కుమార్తె శీలం మేఘు గ్రూప్-1 ఫలితాల్లో రాష్ట్రంలో 22వ ర్యాంకు, జోనల్‌లో 12వ ర్యాంకును సాధించింది. మేఘు ప్రతిభను చాటడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

రేషన్ బియ్యం ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే..

ములుగురూరల్, ఏప్రిల్ 1 : రాష్ట్రానికి రేషన్ బియ్యం ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమేనని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దొడ్డ